వారు డ్యాన్సు ప్రదర్శనాలివ్వటానికి ఒకసారి కాశ్మీర్ వెళ్ళారు. ప్రదర్శనాలు చాల విజయవంతంగా జరిగాయి. కాశ్మీర్‌లో ఉన్న పెద్ద లందరూ పొగిడారు. అలివేణికి కొద్ది కొద్దిగా అన్ని రకాల డ్యాన్సులూ వొచ్చు. భరతనాట్యం, మణిపురీ, కథక్, కథాకలీ మొదలైన అన్ని డ్యాన్సులలోనూ ఆమెకు ప్రవేశంవుంది. అందువల్ల ఆమె ఏ రాష్ట్రవాసులనయినా ఇట్టేవశపరచుకునేది. మనిషికూడా చాల మంచిది. ఏ రాష్ట్రంలో సంపాదించినడబ్బు ఆ రాష్ట్రంలోనే, యే అనాధశరణాల యానికో యిచ్చివేస్తూ వుండేది. అందువల్ల డ్యాన్సులమీద అభిమానం ఉన్నవారే కాక పెద్ద పెద్ద సంఘసంస్కర్తలూ, రాజకీయవేత్తలుకూడా ఆమెపట్ల చాల గౌరవభావంతో వుండేవారు.

కాశ్మీర్లో వుండగానే ఆమెకు హృద్రోగం వచ్చింది. అకస్మాత్తుగా మరణించింది. అప్పుడు లెక్క చూచుకుంటే కళ్యాణకింకిణికి మిగిలిన ఆస్తి యెక్కువగాలేదు. తరువాత కొన్నాళ్ళు కళ్యాణకింకిణి తానే స్వయంగా డ్యాన్సు ప్రదర్శనాలివ్వ నారంభించింది కాని ఆమె మనస్సున అందులో ప్రవేశ పెట్టలేకపోయింది. నాటకాలు ప్రారంభించింది. ఇప్పటికీ ఆమెకు వొక ట్రూపు వుంది. ఆ ట్రూపుతో యేడాదికి అయిదారు నాటకాలు వేస్తుంది. అదికాక ప్రత్యేక ఆహ్వానంమీద ఇతర నాటకాల్లో వేషాలు వెయ్యటంకూడా కద్దు. అటువంటి నాటకాల్లో వేషం వేసినప్పుడు, వేషానికి రెండువందల రూపాయిలు పుచ్చుకుంటూ వుండేది. ఒక విధంగా చూచు ంటే కాలం బాగానే గడిచిపోతూవుంది.

"అమ్మా, ఎక్కడినుంచో టెలిగ్రాం వొచ్చిందమ్మా." అన్నది వంటాబిడ కవరు అందిస్తూ.

కల్యాణకింకిణి కవరును చించి చూచింది—"వెంటనే బయలుదేరు. అత్యవసరం. ఆర్.వి." అని ఉన్నది.

ఎవ్వరీ ఆర్, వి? ఆమెకు వెంటనే జ్ఞాపకం రాలేదు. ఆ టెలిగ్రాం హైదరాబాదునుంచి వచ్చింది. హైదరాబాద్‌లో తనకు యెక్కువమంది

"అలాగే"

ఇద్దరూ రిహార్సల్సుకి బయలుదేరారు రిహార్సల్సు ముమ్మరంగా సాగుతున్నాయి. కధానాయకుడు స్టేజీకి క్రొత్త వాడవటంవల్ల, కల్యాణ కింకిణి ముందు బెరుగ్గా వుంటుంటే హాస్యోక్తులతో, ఆ బెరుకు పోగొట్టి నాటకం బాగా రక్తికట్టేట్టు చేసింది.

రిహార్సల్స్ మధ్యలో ఒక యువతి వచ్చి స్టేజీముందు కూర్చుంది ఆమె వచ్చినప్పటినుంచీ రవివర్మ ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. అంతకుముందు ఆ సలహా యీ సలహా చెపుతున్న రవివర్మ మెదలకుండా కూర్చున్నాడు. ఆమె, ప్రక్కన ఉన్న వారితో నవ్వుతూ పేలుతూ మాట్లాడుతూ కూర్చుంది. రవివర్మకు ఆమె వంకకు చూడటమే భయంగావున్నట్టు వుంది కల్యాణకింకిణికి ఆమె యెవ్వరో తెలుసు కోవాలని ఆతురత కలిగింది. "యెవ్వ రామె?" అని కధానాయకుణ్ణి అడిగింది.

"ఆమెపేరు పూర్మిళ. ఇంతకుముందు రవివర్మగారి నాటకాల్లో ప్రధాన పాత్రలు ధరిస్తూ వుండేది. రవివర్మగారు ఆమె అంటే చాలా చనువుగా వుంటూ వుండేవారు."

"ఇప్పుడేమయింది?"

"ఇటీవల వారి మధ్య కలతలు ఏర్పడి నట్లున్నాయి"

"మరెందుకు వచ్చింది?"

"ఆమె వొస్తూనే వుంటుంది, సూటీపోటీగా రవివర్మ గారిని యేదో అంటూనే వుంటుంది."

"వారు వూరుకుంటారా?"

"ఆమె మాటలకు ఆయనకు కోపం ఒచ్చినట్లే కనుపిస్తుంది. కాని ఆయనకు తెల్లియకుండానే లోలోపల సంతోషిస్తూ వుంటారు. అదంతా పెద్ద గొడవగా వుంటుంది."

"త్రయనను అభినందన పరంపరలతో ముంచెత్తుతాను" అన్నాడు కుర్షీద్ చాలా సీరియస్‌గా.

ఇవన్నీ వింటూ అప్పుడప్పుడూ బిగ్గరగా నవ్వుతూ కూర్చున్నాడు తాండవకృష్ణ. ఇటువంటి దృశ్యాల్లో అతను అనుభవించే ఆనందం ఏమిటో కల్యాణకింకిణికి అర్థంకాలేదు. కాని వాతావరణం కిటుకు అతనిలోనే ఉందని మాత్రం గ్రహించింది.

భోజనం చెయ్యగానే టీ త్రాగటం హైదరాబాదు మహమ్మదీయులకు అలవాటు. ఆ అలవాటు ఊర్మిళకూ తాండవకృష్ణకికూడా ఉంది అలాగే అందరూ భోజనాలు ముగించుకొని కూర్చుని టీ త్రాగారు. టీ త్రాగిన దగ్గరనుంచే ముళ్ళమీద కూర్చున్నాట్లు కూర్చున్నాడు కుర్షీదు.

"మాకు కొద్దిగా పనుంది, ఒక్క అరగంటలో తిరిగి వస్తాం, మీరు మాట్లాడుకుంటూ వుండండి" అర్థయుతంగా నవ్వుతూ లేచింది ఊర్మిళ.

వారు బయటకు వెళ్ళగానే "ఆ కొద్దిపని ఏమిటో తెలుసా?" అని చిరునవ్వుతో అడిగాడు తాండవకృష్ణ.

"చెప్పండి" అన్నది కల్యాణకింకిణి.

"వాళ్ళు కాలక్షేపానికి హోటల్లో ఒకగది తీసుకున్నారు. అక్కడికి వెళుతున్నారు" అన్నాడు.

జీవితంలో ఎన్నో అనుభవాలను గడించిన కల్యాణకింకిణికి కూడా ఆమాట ఏవగింపును కలిగించింది. 'ఈ త్రాష్టుడు భర్త ఎలా అయ్యాడు!' అని తనలో తాను ఆశ్చర్యపడింది.

అతను తన తెలివికి తానే సంతోషించుకుంటూ, భుజాలు ఎగరవేసుకుంటూ చెప్పుకుపోయాడు; "భార్యని భర్తా, భర్తని భార్యా అదుపులో వుంచటం, ఒకరికోసం ఒకరు బ్రతకటం, ఒకరితో ఒకరు ముకిపెట్టుకో పటం, వేరు ముఖాలను చూడకపోవటం మొదలైన భావాలు మాసుగిట్టవు.

ఒక్క క్షణం అతనిమాటలు నమ్మింది కల్యాణకింకిణి, "వంట వానితో సారిడన్ బిళ్ళలు తెప్పిస్తే బాగుండేది" అన్నది.

"అక్కరలేదు, కాసేపు విశ్రాంతి తీసుకుంటే అదే తగ్గుతుంది" అని చెప్పి ముందు తలుపువేసి పడక గదిలో పడుకున్నాడు.

ఏం చెయ్యటానికీ తోచక అలాగేకూర్చుంది కల్యాణకింకిణి. ఆమె మనస్సులో ఏదో అనుమానం లీలగా పొడచూపి, రూపం ధరిస్తూవుంది. ఆమె క్రిందపెదవి వొణికింది. ఇంతలో "ఒకసారి గదిలోకి రా కల్యాణ కింకిణీ! ఈ తలనొప్పి భరించలేకుండా వున్నాను. నీ మృదువయిన వ్రేళ్ళతో ఒత్తితే యేమన్నా తగ్గుతుందేమో" అన్నాడు తాండవకృష్ణ గదిలోనుంచి.

"ఓరి చటకారి వెధవా, ఎన్ని విద్యలు వున్నాయిరా నీ దగ్గర" అని మనస్సులో అనుకొని, పైకి 'ఒస్తున్న' అని చెప్పి, నెమ్మదిగా లేచి ముందు తలుపు గడియతీసుకొని బయట పడింది ఆమె. అతను కల్యాణి వస్తున్నదని తలనొప్పి నటిస్తూ మూలుగుతూ, అవసోపాలు పడుతూ మధ్య మధ్య తలుపు వంకకు క్రీగంట చూస్తూ గదిలోనే పడుకుని ఉన్నాడు.

* * *

ఆమెకోసం కనిపెట్టుకుని కూర్చున్నాడు రవివర్మ ఆమె రాగానే. ఆమె ముఖాన్ని ఆతురతగా పరీక్షగా చూశాడు.

"మీరు కంగారుపడవలసింది యేమీలేదు, యెలా వెళ్ళానో, అలా వచ్చాను"

"ఏమిటి సంగతులు?"

"వాళ్ళని గురించి నాతో చెప్పలేక మీరు అపుకున్న విషయాలన్నీ నిజమే-అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. అయితే మీకొక సలహా చెప్పవలసి వుంది"

"అదే నేనూ ఆలోచిస్తున్నాను" అన్నాడు అడ్వొకేట్.

అంతలో ఫోను మ్రోగింది. అడ్వొకేట్ అవతలి మనిషితో మాట్లాడి, "సర్కిల్ ఇన్స్పెక్టరు ఒకసారి నన్ను రవివర్మ యింటికి రమ్మంటున్నాడు" అన్నాడు.

కల్యాణకింకిణి గుండె గుభేలు మన్నది. "నేనూ వస్తాను" అన్నది.

వాళ్లు రవివర్మ యింటికి వెళ్ళేటప్పటికి అక్కడ జనం పోగయి వున్నారు. గేట్లో సర్కిలు ఇన్స్పెక్టరు కలిసి మేడలోని గదిలోకి తీసుకు వెళ్ళాడు. ఆ గదిలో ఒక మంచంమీద రవివర్మ శవం కంఠంవరకూ కప్ప బడివుంది.

"ఇంతకుముందే హుస్సేన్‌సాగర్లో దొరికింది. ఒక జాలరివాడు చూచి మాకు రిపోర్టు చేస్తే బయటకు తెచ్చి ఇక్కడకు జేర్చాం" అన్నాడు.

ఆ మొహం యెంత నిర్వికారంగా ప్రశాంతంగా వుంది! కండ్లు మూసుకొని ఉన్నా తనవంకకు యెంతో దీనంగా, ఆప్యాయతగా చూస్తూ వున్నట్లే ఉంది. కళ్యాణకింకిణి భరించలేకపోయింది రవివర్మ శవంమీద వాలి కన్న తండ్రిని పోగొట్టుకున్న పసిపిల్లమల్లే భోరున యేడ్చింది. అంతా నిర్విణ్ణులై చూస్తూ నిలబడ్డారు.